ప్రజాశక్తి

మంగళవారం 14 జనవరి 2025 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా



విజయవాడ సింగ్‌నగర్లో విద్యుత్ బిల్లుల ప్రతులను వినియోగదారులతో కలిసి భోగి మంటల్లో దహనం చేస్తున్న సిపిఎం నేతలు బాబూరావు, రమణరావు, దుర్గారావు తదితరులు

విద్యుత్ మంటలు

- భోగి మంటల్లో స్మార్ట్ మీటర్లు, భారాలకు వ్యతిరేకంగా బిల్లులు దహనం
- ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లావ్యాప్తంగా సిపిఎం వినూత్న నిరసన

విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ట్రూ అప్ ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ బిగింపు నిలుపుదల చేయాలని, సర్దుబాటు ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెల్లవారుజామున సిపిఎం ఆధ్వర్యాన పలుచోట్ల భోగి మంటల్లో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల వ్యాప్తంగా విద్యుత్ బిల్లుల ప్రతులను భోగి మంటల్లో వేసి వినూత్న నిరసన తెలిపారు. అదానీ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ కృష్ణలంక, అజిత్‌సింగ్‌నగర్, వన్‌టౌన్, మాచవరం, మొగల్రాజపురం, ఇబ్రహీంపట్నం మండలం కొండపల్లి, జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట, మైలవరం మండలం గణపవరం, వీరులపాడు మండలం జుజ్జూరు, దొడ్డ దేవరపాడు, అల్లూరు, వి.అన్నవరం, తిరువూరు సుందరయ్య కాలనీ, నందిగామ తదితర ప్రాంతాల్లో తెల్లవారుజామునే భోగి మంటల వేసి బిల్లుల ప్రతులను దహనం చేసిన నిరసన తెలిపారు. అలాగే కృష్ణాజిల్లా గన్నవరం, ఉంగుటూరు, బాపులపాడు మండలం బండారు గూడెం, కంకిపాడు మండలం కంకిపాడు, ఈడుపుగళ్లు, మద్దూరు, జగన్నాథపురం, గొడవర్రు, మొవ్వ మండలం వీరాయిలంక, అవురుపూడి, నరసన్న పాలెం, వేములమడ, కాజ మందపాలెం, పెనమలూరు మండలం తాడిగడప మున్సిపాలిటీ కార్మిక నగర్-2, గుడివాడ చెంచుపేట, వాంబేకాలనీ, గుడివాడ రూరల్ ప్రాంతాల్లో బిల్లుల ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిహెచ్.బాబూరావు తదితరులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ప్రైవేటీకరణలో భాగంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలు వీటిని అడ్డుకోవాలని, విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసేంతవరకు ఉద్యమాలోల భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)



కంకిపాడులో బిల్లులను దహనం చేస్తున్న రంగారావు తదితరులు

కో కో...కోట్లు !!

- భోగిరోజు నుండే పందేల జోరు
- చేతులు మారిన రూ.60 కోట్లు
- కన్నెత్తి చూడని పోలీసులు



కంకిపాడులో పందేలు వేస్తున్న టిడిపి నేత, మాజీ ఎంపిపి రాజా తదితరులు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

సంక్రాంతి సంప్రదాయం ముసుగులో కోడి పందేలు, జూద క్రీడల నిర్వహణ షరా మామూలయింది. ఎప్పటిలా కాకుండా ఈసారి ఒకరోజు ముందే పోలీసులు చేతులెత్తేశారు. పందేలు నిర్వహిస్తున్న ప్రాంతాలవైపు పోలీసులు కన్నెత్తి చూడలేదు. దీంతో సంక్రాంతి పండుగ సంప్రదాయం ముసుగులో కోడి పందెలు, జూద క్రీడలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. నిర్వహకులు ఎక్కడికక్కడ భారీ ఏర్పాట్లు చేశారు. గతంలో సంక్రాంతి, కనుమ రోజున పందేలు, జూద క్రీడలు ఎక్కువగా నిర్వహించే వారు. ఈ ఏడాది భోగి పండుగ రోజున ఒక రోజు ముందే పందేలు జోరందుకున్నాయి. సోమవారం ఉదయం 11 గంటలకు మొదలైన ఈ శిబిరాలను రాత్రి వేళల్లోనూ ఫ్లడ్‌లైట్ల వెలుగులో కొనసాగించారు. సోమవారం ఒక్కరోజులోనే కృష్ణాజిల్లా వ్యాప్తంగా 40 ప్రాంతాల్లోని శిబిరాల్లో రూ.60 కోట్లకుపైగా చేతులు మారాయి. శిబిరాల వద్ద కారు పార్కింగ్‌కు రూ.100, ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు రూ.50 ఫీజు వసూలు చేశారు. మద్యం ఏరులై పారింది. మరో రెండు రోజులపాటు కోడి పందేలు, జూద క్రీడలు శిబిరాల్లో కొనసాగుతాయని ఎక్కడికక్కడ మైక్‌ల్లో ప్రకారం చేస్తున్నారు.

కోడిపందేలు, జూద క్రీడల నిర్వహణలో పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలం హాట్‌టాపిక్‌గా మారింది. మాజీ ఎంపిపి, అధికార పార్టీ నాయకుడు దేవినేని రాజా కనుసన్నల్లో ఈడ్పుగల్లులో భారీగా పందెం బరులు, జూదక్రీడలు ఏర్పాటు చేశారు. విజయవాడకు సమీపంలో ఉండటంతో పందెం రాయుళ్లు, జూదరులు భారీ సంఖ్యలో ఈడ్పుగల్లు వచ్చారు. మూడు బరుల్లో 70 కోడి పందేలు నిర్వహించారు. 18 పేకాట కోత ముక్క స్టాళ్లు ఏర్పాటు చేశారు. కోత ముక్క స్టాల్ ఏర్పాటు చేసుకున్న వారి నుంచి రోజుకు రూ.15 వేలు, బిర్యానీ, కూల్ డ్రింక్ స్టాళ్లలో అమ్మకాలకు ఒక్కో స్టాల్‌కు రూ.10 వేలు వసూలు

(మిగతా 2లో)



బరుల వద్ద నిర్వాహకుల దాడులు

ప్రజాశక్తి - కంచికచర్ల, తిరువూరు, జగ్గయ్యపేట, నందిగామ, మైలవరం : ఎన్‌టిఆర్ జిల్లాలోనూ పందేలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు పలు పోలీసుస్టేషన్లకు డ్రోన్ కెమెరాలను అందించినా ప్రయోజనం లేకుండా పోయింది. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఇటీవల భారీగా గంజాయిని పట్టుకున్న పోలీసులు కోడి పందాల విషయంలో వాటిని ఎందుకు వినియోగించడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్‌టిఆర్ జిల్లాలోనూ అధికార టిడిపి కూటమి నేతల కనుసన్నల్లో పందేలు జోరుగా సాగాయి. బరులను తొలగించటానికి వెళ్లిన అధికారులను నేతలు హెచ్చరించటంతో చేసేది లేక చేతులెత్తేశారు. కంచికచర్ల మండలం గండేపల్లి సమీపంలో



(మిగతా 2లో)

సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన

సంక్రాంతి ఆటల పోటీలు

(వార్తలు లోపలి పేజీల్లో)



భోగి మంటలు వేసిన మంత్రి సారథి దంపతులు

ప్రజాశక్తి - విజయవాడ : తెలుగు వారి పెద్ద పండుగైన సంక్రాంతిని రాష్ట్ర గహనిర్మాణ , సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, కమలా లక్ష్మీ దంపతులు రంగరంగ వైభవంగా జరుపుకున్నారు. విజయవాడలోని స్వగృహంలో మంత్రి సారథి దంపతులు భోగి మంటలు వేశారు. గంగిరెద్దులు, డూడూ బసవన్న విన్యాసాలు తిలకించారు. అనంతరం పతంగులను ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి సారథి మాట్లాడుతూ తెలుగింటి పెద్ద పండుగ సంక్రాంతి అని అన్నారు. ఇది రైతుల పండుగ అన్నారు. సాంప్రదాయాలు, అచారాలు మనదేశ సంపదని, వాటిని గుర్తు చేసేదే ఈ సంక్రాంతి అని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

టిప్పర్ ఢీకొని కానిస్టేబుల్‌కు గాయాలు

హెల్మెట్ ధరించి ఉండడంతో తప్పని ప్రమాదం

ప్రజాశక్తి - విజయవాడ : ఎన్.టి.ఆర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఆరవ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ మురళి కష్ణ రోడ్డు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారు. బైక్‌పై హెల్మెట్ పెట్టుకుని విధులకు వెళుతున్న సమయంలో కనకదుర్గ ఫ్లైఓవర్ వద్ద అదే దారిలో వేగంగా వస్తున్న టిప్పర్ లారీ బైక్‌ను డీకొనడంతో ఆయన కిందపడిపోయారు. తలకు హెల్మెట్ ఉండటంతో స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఆయనను చికిత్స నిమిత్తం ఆంధ్ర హాస్పిటల్‌కు తరలించారు.



భోగి వేడుకల్లో ఎంపి శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ : గొల్లపూడి వన్ సెంటర్‌లో సోమవారం జరిగిన సంక్రాంతి సంబరాల్లో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే వసంత కష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. గొల్లపూడి వన్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. పూజలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వెలిగించి తెలుగు ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు భోగి భోగ భాగ్యాలను అందించి, సంక్రాంతి కొత్త వెలుగులు అందించాలని ఆకాంక్షించారు. అలాగే ఎంపి కార్యాలయంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఎన్డీయే కూటమి నాయకులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఎంపి కేశినేని శివనాథ్ తన సతీమణి కేశినేని జానకి లక్ష్మీతో కలిసి భోగి మంటలు వేశారు. చిన్నారులకు భోగిపండ్లు పోశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు, టిడిపి



నాయకులు జంపాల సీతారామయ్య, గొట్టుముక్కల రఘురామరాజు, పర్చూరి ప్రసాద్, సొంగా సంజయ్ వర్మ, పి.సాయిచరణ్ యాదవ్, పరిశపోగు రాజేష్, చెన్నుపాటి గాంధీ, గన్నే ప్రసాద్ (అన్న), కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, దేవినేని అపర్ణ, ముమ్మనేని ప్రసాద్, టిడిపి నాయకులు జి.వి.నరసింహారావు పాల్గొన్నారు.

కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కస్తూరి పూర్ణచంద్ర ఫౌండేషన్ సేవలు అభినందనీయమని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. ప్రముఖ రాజకీయ నాయకుడు వల్లూరు పూర్ణచంద్రరావు, ఆయన సతీమణి వల్లూరు కస్తూరి బాయి జ్ఞాపకార్థం సోమవారం బృందావన్ కాలనీలోని వారి నివాసంలో పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్, రోగులకు ఆర్థిక సాయం, వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరు రవీంద్రనాథ్, ట్రస్ట్ సభ్యులు రామ్ ప్రసాద్, వల్లూరు అశోక్ బాబు, చిలకపాటి ఉషారాణి పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఫొటో జర్నలిస్ట్ రాముకు అవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

ఫొటో అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అమరావతి ఫొటో ఫెస్టివల్ - 2025 పేరుతో నిర్వహించిన ఫొటో కాంటెస్ట్‌లో ప్రజాశక్తి ఫొటో జర్నలిస్ట్ ఎ.రామచంద్రరావు (రాము) కు అవార్డు లభించింది. మొత్తం 20 మంది ఫొటో జర్నలిస్టులు వివిధ కేటగిరీల్లో అవార్డులకు ఎంపికయ్యారు. పి.రవీంద్ర బాబు, ఎ.రామచంద్రరావు, కె.వి.ఎస్.గిరి, జీ.ఎస్.రావు, అనసూయ పాలడుగు, ఎ.రాజేంద్ర ప్రసాద్, సి.హెచ్.నారాయణ రావు, గిరి ప్రసాద్, బాలాజీ మోహన కష్ణ, జీ.సునీల్ కుమార్, కిషోర్ కుమార్, ఎస్.శ్రీకాంత్, విజయ్ సిరిపురపు ఆర్. వి.శర్మ, పి.వి.ఎస్.నాగరాజు, వి.రూబెన్, జీ.లక్ష్మణ గోలి వెంకట శివ కుమార్, పి.కష్ణ కుమార్ ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఫొటోగ్రఫీ అకామడీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు, పోటీల సమన్వయకర్త టి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఫొటోగ్రఫీ రంగంలో విశేష కషి చేస్తున్న వారికి ప్రతి



ఏటా అవార్డులను అందిస్తామని, ఈ ఏడాది నిర్వహించిన పోటీల్లో రాముకు అవార్డు లభించిందని తెలిపారు. ఈనెల 18న నగరంలోని అమరావతి బాలోత్సవ్ భవన్లో జరిగే బహుమతీ ప్రదానాత్సవంలో అవార్డు అందించనున్నట్లు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి



జగ్గయ్యపేటలో..

బరుల వద్ద నిర్వాహకుల దాడులు

మామిడితోటలో మూడు భారీ బారులు ఏర్పాటు చేశారు. ఉదయం 9 గంటల నుంచే ప్రారంభించి రాత్రి 8 గంటల వరకు ఫ్లడ్ లైట్లు నడుమ కోడి పందెలు నిర్వహించారు. అలాగే బరుల వద్ద 50కి పైగా పేకాట, గుండాట, లోన, బయట, జోదా క్రీడాలు నిర్వహించారు. ఈ పందేలు, జూద క్రీడల్లో సుమారు రూ.50 లక్షలు చేతులు మారినట్లు సమాచారం. ఇక్కడే పందెం రాయుళ్ల మధ్య వివాదం తలెత్తి ఘర్షణ వాతావారణం ఏర్పడింది. పందేల నిర్వాహకుల అనుచరులు పందెం రాయుళ్లను మోసం చేసి జేబులు ఖాళీ చేసినట్లు తెలిసింది. దీనిపై ప్రశ్నించిన బెదిరించి దాడులకు పాల్పడారు. ఘర్షణ నివారణకు ప్రయత్నించిన మఫ్టీలోని పోలీసులను ఓ బరి నిర్వాహకుడు... "ఇది మా ప్రభుత్వం, పోలీసులైనంత మాత్రాన బరుల వద్దకు మిమ్ములను ఎవరు రమ్మన్నారు" అని వేలు చూపిస్తూ బెదిరించినట్లు సమాచారం. అలాగే జగ్గయ్యపేట, తిరువూరు తదితర ప్రాంతాలు తెలంగాణకు సరిహద్దుగా ఉండడంతో అక్కడి నుండి కూడా పందెం రాయుళ్లు కోళ్లతో సహా వచ్చి పందేలు వేశారు.

తిరువూరు, జగ్గయ్యపేట, చిల్లకల్లు, తక్కెళ్ళపాడు, షేర్ మహమ్మద్ పేట, బూదవాడ, తిరుమలగిరి, మైలవరం, చంద్రగూడెం, పొందుగల, అనంతవరం, మురుసుమల్లి, వెల్వడం, నందిగామ, పల్లగిరి, రామిరెడ్డిపల్లి, అనాసాగరం, హహనుమంతపాలెం, ఐతవరం, కంచల తదితర గ్రామాల్లో ప్రత్యేకంగా కోడి పందేల బరులను ఏర్పాటు చేశారు. వీటితోపాటు లోన బయట పేకాట, గుండాట, కోసాట, నలుపు తెలుపు, నెంబర్ల ఆట సాగుతున్నాయి.

కోకో...కోట్లు !!

చేశారు. కంకిపాడు మండలం కంకిపాడులోని చైతన్య టెక్నోస్కూల్ వద్ద, గొడవర్రు, ఈడుపుగల్లు అపార్టుమెంట్ల సమీపంలోనూ, ఉప్పులూరు రైల్వే ట్రాక్ వద్ద కోడి పందేలు, జూద క్రీడలు విచ్చలవిడిగా సాగాయి. సుమారు రూ.4 కోట్లకుపైగా చేతులు మారాయి. ఉంగుటూరు మండలం ఉంగుటూరు, బాపులపాడు మండలం అంపాపురం, గన్నవరం మండలం సూరంపల్లిలో భారీగా పందేలు నిర్వహించారు. ఘంటసాల మండలం కొడాలి, లంకపల్లి, చల్లపల్లి మండలం వెలువోలు, గుడ్లవల్లేరు మండలం గుడ్లవల్లేరు మార్కెట్ యార్డు, వేమవరం వద్ద భారీగా పందేలు సాగాయి. కూరాడ, కుచ్చికాయలపూడిలో ఒక మోస్తరుగా పందేలు సాగాయి. పెడన కేంద్రంగా మూడు ప్రాంతాల్లో జూద క్రీడలు ఏర్పాటు చేశారు. బందరు మండలం మేకావానిపాలెంలో మూడు బరులు, రుద్రవరంలో ఒకటి ఏర్పాటు చేశారు. పామర్రు మండలం కొత్తపెదమద్దాలి వద్ద, పెదపారుపూడి మండలం యలమర్రు, మొవ్వ మండలం బట్లపెనుమర్రు, కోసూరు, పమిడిముక్కల మండలం కపిలేశ్వరపురం, హనుమంతపురం, తోట్లవల్లూరు మండలం తోట్లవల్లూరు, గరికపర్రు, వల్లూరుపాలెం, కుమ్మమూరు, మోపిదేవి మండలం మోపిదేవి, కొక్కిలిగడ్డ, ఉయ్యూరు మండలం ఆకునూరు, కోడూరు మండలం కోడూరు, బంటుమిల్లి మండలంలో బంటుమిల్లిలో రెండు, మునిపెడ, నాగేశ్వరరావుపేట, ఆర్తమూరు, నందివాడ మండలం నందివాడ, పోలుకొండ, గండేపూడి, పుట్టగుంట తదితర ప్రాంతాల్లో భారీగా పందేలు సాగాయి.

పందెం రాయుళ్లను ఆకర్శించే ప్రయత్నాలు

కోడి పందేలు, పేకాట శిబిరాలకు పందెం రాయుళ్ల, జూదరులను ఆకర్షించే ప్రయత్నాలు జరిగాయి. కొడాలిలో రింగు పందేలు పేరుతో కోడి పందేలు నిర్వహించారు. తాజాగా గుడ్లవల్లేరు మండలం వేమవరం శిబిరం వద్ద వరుసగా నాలుగు పందేలు గెలిచిన వేమవరానికి చెందిన వ్యక్తికి బుల్లెట్‌ను నిర్వాహకులు బహుమతిగా ఇచ్చారు. ఇతర శిబిరాల వద్ద ఇదే తరహాలో బహుమతులను ప్రకటిస్తున్నారు.

పట్టని పోలీసులు

గుడివాడ ఇందిరానగర్ కాలనీలో పేకాట ఆడుతున్న వ్యక్తలను అదుపులోకి తీసుకున్నారు. అయితే బైపాస్‌రోడ్డు గౌతమ్ కాన్సెప్ట్ వద్ద, గుడివాడ మార్కెట్ యార్డు ఎదురుగా భారీగా కోడి పందెలు, జూద క్రీడలు సాగినా పోలీసులు అటువైపు కన్నెత్తి చూడలేదు. అధికార పార్టీ నేతల కనుసన్నల్లోనే ఈ శిబిరాలు సాగాయి.



మైలవరంలో...



తిరువూరులో



చల్లపల్లిలో...



జోరుగా కోడిపందేలు

2. చిన అవుటపల్లిలో కోడి పందాలు

ప్రజాశక్తి-గన్నవరం: సంక్రాంతి పండుగ వస్తే చాలు గన్నవరం నియోజకవర్గంలో కోడి పందేలా సందడి మొదలవుతుంది. ఎన్ని ఆంక్షలున్నా పందెం రాయుళ్ల బేఖాతరు చేయకుండా పందేలా రూపంలో కోట్ల రూపాయలు చేతులు మారడం పరిపాటిగా మారింది. ఈ ఏడాది కూడా సంక్రాంతి సందర్భంగా భోగి రోజున కోడి పందేలు పెద్ద ఎత్తున ప్రారంభమయ్యాయి. కోడి పందేలు నిర్వహించ కూడదని కోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పోలీసులు కౌన్సెలింగ్ ఇచ్చినా లెక్కేలేదు. ఆర్థికంగా, రాజకీయంగా పలుకుబడి ఉపయోగించి పోలీసులు, మీడియా బరులవైపు రానివ్వకుండా పందేలు నిర్వహిస్తున్నారు. పందేనికి ముందుగానే బెట్టింగ్ డబ్బు కూడా పేమెంట్ యాప్‌ల ద్వారా వసూలు చేస్తున్నారు. వాట్సప్ నుంచి వీడియో కాల్స్ ద్వారా ఈ పందేలు చూస్తున్నారు. సాంప్రదాయ క్రీడ పేరుతో కోడి పందేలను నిర్వహించడానికి మినీ స్టేడియంలను తలపించే విధంగా బరులను ఏర్పాటు చేశారు.



తోట్లవల్లూరులో...

సుమారుగా పది పంచాయతీల్లో బరులు ఏర్పాటు చేశారు. **మోపిదేవి:** భోగి పండుగ రోజు మంచు కురవడం కూడా ఆగకముందే కొక్కిలిగడ్డ రోడ్లో చందమామ వెంచర్ వేదికగా కాయ్ రాజా కాయ్ ఏనుగుల గుర్రమా పులి అంటూ వివిధ రకాల జూదాలను నిర్వహించారు. మంగళవారం ఉదయం లక్షల్లో పందెం వేసే కోడిపుంజులు ప్రత్యేకంగా ఈ బరికి వస్తున్నాయని చూడటానికి పెద్ద సంఖ్యలో రావాలని కూడా మైకుల్లో చెప్పడం కొసమెరుపు. కోడిపందాలు దగ్గర జనం రద్దీగా ఉన్న ప్రదేశాల్లో జేబుదొంగలు తమ చేతివాటం చూపించారు. మోపిదేవి హైవే పక్కన నిర్వహించిన కోడిపందాల బరిలో ఇద్దరు సెల్ఫోన్లు కొంతమంది జేబులో నగదు కొట్టేశారు. పామర్రుకు చెందిన కేసాని రవీంద్రబాబు బంధువుల ఇంటికి వచ్చి వెళుతూ పందేల బరికి రాగా మాటల్లో పెట్టి జేబులో ఫోన్ కొట్టేసినట్లు వాపోయాడు. **చల్లపల్లి:** మండలంలోని వెలివోలులో కోడిపందేలు నిర్వహించారు. పందాలకు బరిలోకి వచ్చిన వారి వాహనాలు నిర్లక్ష్యంగా కరకట్టపై వదిలి వెళుతుండడంతో కరకట్టపై వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిర్వాహకులు కరకట్టను తవ్వి బరిలోకి వెళ్లడానికి దారి ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొవ్వ మండలంలోని కాజా, కూచిపూడి, పెదసనగల్లు గ్రామాలలో కోడిపందేలు నిర్వహించారు. పేకాట, చిత్తులాట, కాయ రాజా కాయ్ లాంటి జూదాలు నిర్వహించారు. పందెపు రాయుళ్ల దూర ప్రాంతానికి సైతం వచ్చి పందాల్లో పాల్గొన్నారు. ఒక్కొక్క బరిలో లక్షలాదిరూపాయలు చేతులు మారినట్లు ప్రచారాలు కొనసాగుతున్నాయి. జూదాలుకు అనుమతి లేదన్న రెవెన్యూ, పోలీస్ అధికారులు బరుల వైపు రాకపోవడంపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. **తోట్లవల్లూరు:** వల్లూరు పాలెం, తోట్లవల్లూరు, గరికపర్రు, కుమ్మమూరు గ్రామాల్లో కోడిపందేలు జోరుగా సాగాయి. గరికపర్రు గ్రామంలో భారీ టెంటు, ఇనుపకంచెను ఏర్పాటు చేశారు. **కంకిపాడు:** పెనమలూరు మండలంలో పెద్దపులిపాక యనమలకుదురు, తాడిగడప మున్సిపాలిటీ పరిధిలోని పోరంకి, కానూరు కొత్త ఆటోనగర్ భారీగా శిబిరాలు ఏర్పరచి కోడిపందేలను నిర్వహించారు.

బుల్లెట్ బండి అందజేత

గుడ్లవల్లేరు: సంక్రాంతి సందర్భంగా రూ.2 లక్షలతో ఐదు కోడి పందేలు వేయగా వరుసగా నాలుగు పందేలు గెలిచిన మన్నెం నాగమల్లేశ్వరరావు బుల్లెట్ బండి గెలుచుకున్నారు. మండలంలోని వేమవరం బరిలో వేమవరం గ్రామానికి చెందిన మన్నెం నాగమల్లేశ్వరరావు వరుసగా నాలుగు పందేలు గెలిచాడు. దీంతో నిర్వాహకులు అతడికి బుల్లెట్ బండి బహూకరించారు.



పెనమకూరులో సంక్రాంతి క్రీడలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

సంక్రాంతి సందర్భంగా భారత యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ ఆటల పోటీలు పెనమకూరు గ్రామంలో నిర్వహించారు. ఈ ఆటల పోటీలను ఎంపిటీసీ సభ్యులు మరీదు మధుబాబు ప్రారంభించారు. మూడు రోజులు పాటు జరిగే ఈ ఆటల పోటీలలో పరుగు పందెం, మ్యూజికల్ చైర్స్, స్లో సైక్లింగ్ సోమవారం నిర్వహించారు. తెలిపారు. సంక్రాంతి రోజున మహిళలకు ముగ్గుల పోటీలు, లెమన్ స్పూన్, బుధవారం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, బహుమతి ప్రదానోత్సవం జరుగుతుందని నిర్వాహకులు మారీదు యోహాను తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరేదు నాగేశ్వర్‌రావు, గంటా బాలవర్ధన్‌రావు, భారత యువజన సంఘం అధ్యక్షుడు మారీదు మౌళి, మండల యువజన నాయకుడు యరగాని శివశంకర్, కొల్లిపర నాగేశ్వర్‌రావు , ప్రజానాట్య మండలి కొండా తదితరులు పాల్గొన్నారు.



ఎద్దుల బల ప్రదర్శన పోటీలు అభినందనీయం

ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ల

ప్రజాశక్తి-ఘంటసాల

ప్రాచీన సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఘంటసాలలో రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి వషభరాజముల పూటీలాగుడు ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమని ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. మన ఊరు - మన సంక్రాంతి సంబరాల్లో భాగంగా డాక్టర్ గొర్రెపాటి నవనీతకృష్ణ మెమోరియల్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఘంటసాల జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ఒంగోలు జాతి వృషభరాజముల నాటుబండి పోలు రాధాడి రాష్ట్రస్థాయి పూటీ లాగుడు బలప్రదర్శనల పోటీలను ఏపీఎస్‌ఆర్టీసీ ఛైర్మన్ నారాయణరావు, గొర్రెపాటి విద్యాట్రస్టు అధినేత, ఎన్నారై గొర్రెపాటి రంగనాథ బాబుతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రదర్శన ప్రాంగణాన్ని, శ్రీకాకుళం డీసీ ఛైర్మన్ అయినపూడి భాను ప్రకాష్ తో కలిసి నాటుబండి కట్టిన ఎడ్లజతతో పూటీ లాగుడు ప్రదర్శనను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు, జూదాలు లేకుండా భారతీయ, ఆంధ్ర రాష్ట్ర సంప్రదాయ పోటీలు నిర్వహించడం పట్ల నిర్వాహకులను అభినందించారు. వ్యవసాయ పనులు ముగించుకుని పశు పోషకులను ప్రోత్సహించేందుకు, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించేలా జరుగుతున్న వషభరాజముల పూటీలాగుడు ప్రదర్శనలు విజయవంతంగా నిర్వహించాలన్నారు. అనంతరం



ప్రదర్శన పోటీలు ప్రారంభించడానికి విచ్చేసిన టీడీపీ బీసీ సెల్ నేత కొనకళ్ల జగన్నాధరావు (బుల్లయ్య), ఎన్నారై రంగనాథబాబు, టీడీపీ నేతలు పరుచూరి సుబాష్ చంద్రబోస్, ముమ్మనేని నాని, మోర్ల రాంబాబు, రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకష్ణ, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ గొర్రెపాటి రామకష్ణ, ఇతర ప్రముఖులను కమిటీ సభ్యులు సన్మానించారు. ఘంటసాల గ్రామానికి చెందిన గొర్రెపాటి రీతన్య, రావి చైతన్య ప్రియ, మేఘన ప్రియ కంబైండ్ జతను ఎగ్జిబిషన్ పూటీ లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు జాతి వషభరాజముల పూటీలాగుడు ప్రదర్శన కమిటీ సభ్యులు బండి పరాత్పరరావు, వేమూరి రాజేంద్ర ప్రసాద్, కన్నెగంటి లక్ష్మీ నారాయణ, కాకుమాని రంగారావు, దోనేపూడి రవిశంకర్, వాసు, గొర్రెపాటి చంటి బాబు, గొర్రెపాటి సురేష్, బాషా, సుదర్శన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టేబుల్ కేలండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ తూర్పు కృష్ణా జిల్లా శాఖ 2025 సంవత్సర టేబుల్ కేలండర్‌ను రాష్ట్ర ఎక్సైజ్ మరియు గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ఆయన గృహంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆకూరి శ్రీనివాస్, కార్యదర్శి ఎం.వెంకటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వుల్లి కృష్ణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్.హేమప్రకాష్, పి.రాంబాబు, బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం: రామవరపాడు శ్రీ వెంకమ్మ పేరంటాల అమ్మవారి దేవస్థానంలో సంక్రాంతి జాతర మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. యాత్రికులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి పుట్టింటి వారసులచే భోగి పళ్లతో అభిషేకం చేసినట్లు కార్యనిర్వహణ అధికారిణి ప్రియాంక తెలిపారు.

నాల్గో రోజుకు వ్యాన్ డ్రైవర్ల సమ్మె

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో తడి, పొడి చెత్త సేకరించే వ్యాన్ డ్రైవర్లకు మూడు నెలలు అవుతున్నా ఇంతవరకు జీతాలు ఇవ్వకపోవడంతో చేపట్టిన సమ్మె సోమవారానికి నాల్గో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నాయకులు సోమశేఖర్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యే వరకు మద్దతుగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, నాయకులు మస్తాన్‌వలి, వెంకటరెడ్డి, నరసింహారావు, శ్రీహరి, లింగయ్య, సత్రం శీను, ఎ.ప్రసాద్, బాజీ, ప్రసాద్, దినేష్ పాల్గొన్నారు.



పది మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-గుడివాడ : జూదమాడుతున్న 10 మందిపై మెరుపుదాడి చేసి అరెస్టు చేసిన సంఘటన ఒన్‌టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఒన్‌టౌన్ సిఐ కొండపల్లి శ్రీనివాస్ కథనం ప్రకారం గుడివాడ పట్టణం ఇందిరానగర్ కాలనీలో సోమవారం మధ్యాహ్న సమయంలో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్నట్లు రాబడిన విశ్వసనీయ సమాచారంపై జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు గుడివాడ ఇన్చార్జి డిఎస్పీ ఎం.డీ అబ్దుల్ సుభాని ఆదేశాలు మేరకు సిబ్బందితో కలిసి రైడ్ చేసి పది మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుండి రూ.18500లు నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విరామమెరుగని కలం యోధుడు వెంకటరత్నం : యుటిఎఫ్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): విరామమెరుగని కలం యోధుడు, ఐక్య ఉపాధ్యాయ పత్రిక తొలి ప్రధాన సంపాదకుడు మైనేని వెంకటరత్నం వర్ధంతి సభ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కనకారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి కెఎ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలపై అవిశ్రాంత పోరాటానికి, విజ్ఞానం, వికాసం, సామాజిక స్పృహల వ్యాప్తికి కాలాన్ని, గళాన్ని తన సర్వస్వాన్ని అర్పించిన ధన్యజీవి మైనేని వెంకటరత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జె లెనిన్ బాబు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు జె ప్రసాదరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు పి రవి వరప్రసాద్, కె రంగనాథ్,ఒ నాగేంద్రరావు, కె అశోక్, వివిఎస్ సుబ్రహ్మణ్యేశ్వర రావు, సింహాద్రి శ్రీనివాసరావు, కె అర్జున్,వి బుజ్జిబాబు, నాగరాజు సిహెచ్ శ్రీనివాసరావు, అనంత్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



రంగవల్లులు... చిన్నారులకు భోగిపళ్లు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : తెలుగువారి లోగిళ్లలో అంగరంగ వైభవంగా కాచవరం గ్రామంలో సంక్రాంతి వేడుకల సాంప్రదాయ పండుగ అయిన సంక్రాంతిని పురస్కరించుకుని తెలుగింటి ఆడపడుచులకు తెల్లవారుజాము నుండి ముగ్గుల పోటీలను బోడేపూడి అప్పారావు ఆధ్వర్యంలో గత 15 ఏళ్లగా ఆనవాయితీగా నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలు ఈ సంవత్సరం కూడా నిర్వహించారు. సోమవారం భోగి పండుగ సందర్భంగా సుమారు 700 మంది మహిళలు రంగు రంగులతో రంగవల్లికలను కాచవరం గ్రామ పురవీధుల్లో అలంకరించి నిజమైన భోగి పండుగ సంక్రాంతి సంబరాలు అంటే ఇలా ఉంటాయని చాటి చెప్పే విధంగా చిన్నలు పెద్దలు పోటీలు పడి ముగ్గులు అలంకరించారు. పోటీలలో ఎంపికైన ముగ్గులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు రంగవల్లికలు పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు బోడేపూడి అప్పారావు మీడియాతో తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా బోడేపూడి అప్పారావు శ్రీమతి కాశీ రత్నం పేరిట ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అనంతరం విజేతలకు బహుమతులందజేయనున్నట్లు తెలిపారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో భోగి పండుగను పురస్కరించుకొని ఐద్వ ఆధ్వర్యంలో బాలబాలికలకు భోగి పండ్లు, పూల్లు పోసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఐద్వానాయకులు ఎస్ నాగమణి, దంతాల రాజేశ్వరి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు. **కంచికచర్ల :** భోగి పండుగను సోమవరం మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే భోగి రోజున తెల్లవారుజామున నాలుగు గంటలకే అన్ని గ్రామాల్లో అన్ని వర్గాల ప్రజలు రోడ్లపై భోగి మంటలు వేశారు. కట్టెలతో పాటు ఇళ్ళలలో ఉన్న మాత సామాగ్రిని భోగి మంటల్లో వేసి సంక్రాంతి పండగకు ఆహ్వానం పలికారు. పగటి పూట ఇళ్ళలో చిన్న పిల్లలకు భోగి పళ్ళు పోసి ఆశీర్వదించారు. తెలుగు వారు అత్యంత ఘనంగా జరుపుకొను సంక్రాంతి పండుగ రైతుల ఇంట సిరులు కురిపిస్తూ పంట ఇంటికి చేరటంతో ఆనందంతో సంక్రాంతి సందడిలో మునిగిపోతున్నారు. సహజంగా సంక్రాంతి సందర్భంగా మెట్టినింటికెళ్ళిన ఆడపిల్లలను పుట్టింటికి తీసుకొచ్చుకొని, కొత్త అల్లులతో కొంటి మరదళ్ళతో సరదా, సరదాగా సాగుపో తుంటుంది. అటువంటి అనందమైన సమయంలో మంగళవారం కంచికచర్లలో భోగి సందర్భంగా పట్టణంలోని బోగి మంటలు వేసుకొని అత్యంత ఘనంగా బోగి పండగను జరుపుకున్నారు. **జగ్గయ్యపేట:** స్థానిక వైసిపి కార్యాలయంలో సంక్రాంతి సంబ రాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, ఎస్టీ సెల్ నాయకులు బద్దు నాయక్, ఎస్సీ సెల్ నాయకులు కన్నమాల శామ్యూల్ పాల్గొన్నారు. **నందిగామ:** రైతు పేట డౌన్లో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొని ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోషన్ బహుమతులు పంపిణీ చేశారు.


ఇబ్రహీంపట్నంలో ముగ్గులు


కంచికచర్లలో వేసిన భోగి మంట


జగ్గయ్యపేటలో చిన్నారులకు భోగి పళ్లు పోస్తున్న మహిళలు


నందిగామలో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులిస్తున్న దృశ్యం



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మౌంట్ ఫోర్ట్ బ్రదర్స్ ఆఫ్ సెయింట్ గేబ్రియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'హైదరాబాద్ ప్రోవెన్స్'కు సంబంధించిన వివిధ పాఠశాలల 3వ పూర్వ విద్యార్థుల సమ్మేళనం పటమటలోని ఎన్ఎస్ఎం పాఠశాలలో సోమవారం జరిగింది. 'హైదరాబాద్ ప్రోవెన్స్'కు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, నాగపూర్ సెక్టార్ పరిధిలో గల 15 పాఠశాలలోని సుమారు 150 మంది విద్యావేత్తలు, బ్రదర్స్, ఉపాధ్యాయలు పాల్గొన్నారు. ఈ సమ్మేళనం 'హైదరాబాద్ ప్రోవెన్స్' సుపీరియర్ రెవ. బ్రదర్ షైన్ అలెక్స్ ఆధ్వర్యంలో విద్యా సంబంధ అంశాలు, సామాజిక అంశాలు తదితర విషయాలు చర్చించి, ప్రణాళికలు రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కస్తూరి శివశంకర్, మేనేజమెంట్ కన్సల్టెంట్ రిసోర్స్ పర్సన్ ఎమ్.సి.దాస్, పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి, ఎన్ఎస్ఎం పూర్వ విద్యార్థుల ప్రెసిడెంట్ ఎన్. వెంకట జగదీష్ పాల్గొన్నారు.



కబడ్డీ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి జగ్గయ్యపేట : మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఐద్వా, సిఐటియు, ఆవాజ్, ప్రజానాట్యమండలి సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సంక్రాంతి ఆటలు యువజన మైత్రికి బాటలు అనే నినాదంతో నిర్వహించే గ్రామస్థాయి ఆటలపోటీల్లో భాగంగా సోమవారం కబడ్డీ ఆటలను చిల్లకల్లు ఎస్ఐ టి.సూర్య శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాదులు కాసరగడ్డ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఇటువంటి క్రీడలు గత 40 సంవత్సరాలుగా నిర్వహించడం అభినీయమని నేటి యువత కోడిపందాలు జూదం వంటి వాటి వైపు వెళ్ళకుండా ఉండేందుకు ఈ క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎస్.నాగమణి, దంతాల వెంకటేశ్వర్లు, కోటా కృష్ణ, షేక్ గౌస్‌మియా, ఎస్.ప్రణయ్ తేజ, దంతాల నరేంద్ర, షేక్ బడే మియా, కోటా రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాలిఫోర్నియా బాదంతో ఆరోగ్యం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అత్యంత ప్రజాదరణ పొందిన బాదం అయిన కాలిఫోర్నియా బాదంలనుపండుగ సందర్భంగా బహుమతిగా ఇవ్వడం ద్వారా చక్కటి ఆరోగ్యం ఇచ్చినట్లు అవుతుందని ప్రముఖ పోషకహార నిపుణులు ఎం .కుమార్. అన్నారు. నగరంలోని ఓ హోటల్‌లో బాదం – ఆరోగ్యం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాదం ప్రతి రోజూ తీసుకోవడం వలన చక్కటి ఆరోగ్యం ఉంటుందని అన్నారు. పండుగ విందుకు ఆరోగ్యకరమైన మలుపును అందిద్దాం అనే నినాదంతో బాదం ను ఇవ్వాలని కోరారు. , కాలిఫోర్నియా బాదంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఆహార ఫైబర్, విటమిన్లు మరియు ఖనిజాలు ట్రీసహా 15 ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి అని తెలిపారు. ఇవి అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయన్నారు.

వేణుగోపాలుని మాస కళ్యాణం


ప్రజాశక్తి - గంపలగూడెం : ఉమ్మడి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా విలసిల్లుతున్న నెమలి శ్రీ వేణుగోపాలస్వామి మాస కల్యాణం సోమవారం ఘనంగా నిర్వహించినట్లు ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య తెలిపారు. ముందుగా ధనుర్మాస చివరి రోజైన సోమవారం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కళ్యాణానికి 11 మంది దంపతులు పీటలపై కూర్చొని కన్యాదానం చేశారు.

నేత్రాలు దానం

ప్రజాశక్తి - గంపలగూడెం: ప్రముఖ వాస్తు సిద్ధాంతిగా పేరుగాంచిన చల్లా లింగారెడ్డి (74) సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. తిరువూరు లైన్స్ క్లబ్ ప్రతినిధి గోగిరెడ్డి కష్ణారెడ్డి అభ్యర్థన మేరకు కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను దానం చేసేందుకు ముందుకొచ్చారు. గోసవీడుకు చెందిన లింగారెడ్డికి భార్య కుమారుడు ఉన్నారు. విజయవాడ ఎల్‌వి.ప్రసాద్ ఆసుపత్రికి చెందిన వైద్యులు నేత్రాలను సేకరించారు.

ప్రమాదకరంగా రహదారి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని పాతనాగులూరు – కొత్త నాగులూరు మధ్య విజయవాడ నుంచి విస్సన్నపేట వెళ్లే రహదారి కొత్త నాగులూరు అరెటమ్మ తల్లి గుడి వద్ద సెప్టెంబర్, మొదటి వారంలో వరదల వల్ల చెరువు కట్ట తెగి ఆర్ అండ్ బి రోడ్డు సుమారు సుమారుగా 45 మీటర్లు తారురోడు ధ్వంసం అయిపోయింది. ఇటీవల కాలంలో తాత్కాలికంగా మట్టి పోశారు. సదరు రోడ్డుపై భారీ వాహనాలు, భారీ కంకర వాహనాలు తిరగటం వల్ల మట్టి, గతుకులు వల్ల, పాఠశాల విద్యార్థులు, గర్భిణులు, సైకిల్ మీద పాఠశాలకు వెళ్లే ఆడపిల్లలు, ద్విచక్ర వాహన దారులు, రోడ్డుపై పడిన కంకర వల్ల జారిపాడటం వల్ల వారు పడి ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్నాయి. ఆర్అండ్‌బి వారు స్పందించి వెంటనే తగు చర్యలు తీసుకుని తారు



రోడ్డు వేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

వార్డు సభ్యురాలిపై ఎంఎల్ఎ దాడి హేయం: కాంగ్రెస్

ప్రజాశక్తి - తిరువూరు : ఎ.కొండూరు మండలం గోపాలపురం గ్రామంలో సివిల్ వివాదంలో తలదూర్చిన ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు గిరిజన మహిళా వార్డు సభ్యురాలిపై విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్య అని కాంగ్రెస్ తిరువూరు మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక రాజీవ్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తానొక నియోజకవర్గం ప్రజాప్రతినిధి అన్న విషయం మర్చిపోయి ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు ఇద్దరు అన్నదమ్ముల మధ్య తగాదాలో తలదూర్చి భూక్య చంటి ఇంటిపై దౌర్జన్యం చేసి, అసభ్యపదజాలంతో దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తన దురుసు ప్రవర్తనతో తరచూ వివాదాల్లో తల దూరుస్తూ, తానొక నియోజకవర్గం ఎమ్మెల్యేనన్న విచక్షణ కోల్పోయి ప్రవర్తిస్తున్న కొలికపూడిపై పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆంజనేయులు, జీవన బాబు, బొడ్డు ప్రకాష్ రావు, ఉప్పలపాటి లక్ష్మీదాస్, గంజా కృష్ణమోహన్, చిన్నంశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


తాడిగడపలో...


గుడివాడలో...


గన్నవరంలో...


మొవ్వలో...


ఉంగుటూరులో...

విద్యుత్ బిల్లుల ప్రతులు దహనం

ప్రజాశక్తి-గన్నవరం: విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ట్రూ ఆప్ ఛార్జీలను రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ బిగింపు నిలుపుదల చేయాలని, సర్దుబాటు ఛార్జీలను ప్రభుత్వమే భరించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం పలుచోట్ల విద్యుత్ బిల్లుల ప్రతులను భోగి మంటల్లో వేసి నిరసన తెలిపారు. విద్యుత్ ట్రూ ఆఫ్ ఛార్జీలకు వ్యతిరేకంగా గన్నవరం మండలంలో సోమవారం విద్యుత్ బిల్లుల ప్రతులను భోగి మంటల్లో వేసి సిపిఎం నాయకులు నిరసన తెలిపారు. విద్యుత్ భారాలను ప్రజలు మోయలేని పరిస్థితిలో ఉన్నారని చెప్పారు. **ఉంగుటూరు:** బాపులపాడు మండలం బండారు గూడెంలో విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బర్రె లెనిన్, కంతేటి పెద్ద చెన్నయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. **కంకిపాడు:** కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ కంకిపాడు, ఈడుపుగల్లు, మద్దూరు జగన్నాధపురం, గొడవర్రు గ్రామాల్లో విద్యుత్ బిల్లులు భోగి మంటల్లో వేసి నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రంగారావు, మండల కార్యదర్శి నరేష్, కుమారి, శివశంకర్, శ్రీహరి, మరియదాసు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి(మొవ్వ):** మొవ్వ మండలంలోని వీరాయిలంక, అవురుపూడి, నరసన్న పాలెం, వేములమడ, కాజా గ్రామం మందపాలెంలో సిపిఎం ఆధ్వర్యంలో భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు వేసి దహనం చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల కార్యదర్శి శీలం నారాయణరావు, కాకి రాజశేఖర్, బొల్ల సుబ్రహ్మణ్యేశ్వర రావు, కొడాలి కరుణాకర్‌రావు, ఏనుగు సుబ్బారావు, ఏనుగు పరశరామయ్య, సిద్ధినేని గాంధీ, అల్లంకి సతీష్, మేడిశెట్టి నాని, గట్టా చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు. **పెనమలూరు:** తాడిగడప మున్సిపాలిటీ కార్మిక నగర్-2లో విద్యుత్ బిల్లుల ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పాడ త్రిమూర్తులు, పుసులూరి పాత లక్ష్మి, విసం సోమశేఖర్, పుసులూరి లక్ష్మీనారాయణ, రాంబాబు, భవాని, తరిగొప్పల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులను భోగి మంటలలో దగ్ధం చేసినట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి చెప్పారు. గుడివాడ చెంచుపేట, వాంబే కాలనీ, గుడివాడ రూరల్ మండలంలోని మూడు చోట్ల నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని, రేపాని కొండ, నారాయణ, నాగరాజు, చల్లా రాంబాబు, కృష్ణ, తేజ, ప్రదీప్ పాల్గొన్నారు.

భోగి మంటలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో సోమవారం భోగి వేడుకలను వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేశారు. పాల పొంగళ్లు చేశారు. సీనియర్లను ఘనంగా సత్కరించారు. కెవిఆర్ కిషోర్, తిరివీధి వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని పలు గ్రామాల్లో భోగి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు, రంగవల్లి ముక్కులు, గొబ్బెమ్మలు, బొమ్మలకొలువు, చిన్నారులకు భోగి పళ్లు పోయుట, గాలిపటానికి ఎగురవేత సందడిగా జరుపుకున్నారు. **చల్లపల్లి:** స్వచ్ఛ సుందర చల్లపల్లి ఆధ్వర్యంలో స్థానిక సాయి నగర్ కాలనీలో భోగి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వచ్ఛ సుందర చల్లపల్లి నిర్మాత డాక్టర్ డీ.ఆర్.కే ప్రసాద్ - డాక్టర్ తరిగోపుల పద్మావతి తెల్లవారుఝామున భోగి మంటల కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.





రోడ్డు మరమ్మతులు ప్రారంభం

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల పరిధిలోని నరసింహపురం నుండి నారేపాలెం వెళ్లే ఏడవ నంబరు డొంక రహదారి మరమ్మతు పనులను సోమవారం చేపట్టారు. మండల పరిషత్ నిధులతో జరుగుతున్న జంగిల్ క్లియరెన్స్ మరియు డొంక లెవెలింగ్ పనులను కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మర్రే గంగయ్య, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు,ఉప సర్పంచ్ బావి శెట్టి ప్రభాకర్, కోట రాంబాబు, పూతబోయన కరుణకుమార్, పూతబోయన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, పూత బోయిన లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం

పాత గన్నవరంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో సోమవారం భోగి పండుగన మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గన్నవరం, కేసరపల్లి, విజయవాడ, అల్లాపురం తదితర ప్రాంతాల నుంచి మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. కేసరపల్లి శివారు దుర్గాపురం గ్రామానికి చెందిన కష్ణ వరపు దుర్గాభవాని అందమైన ముగ్గు వేసి మొదటి స్థానంలో నిలిచింది. జాస్తి ఫణి అందించిన పదివేల రూపాయల ఆమె మొదటి బహుమతిగా అందుకుంది. అల్లాపురం గ్రామానికి చెందిన డిప్సిక రెండవ స్థానంలో నిలిచి జాస్తి శ్రీధర్ రావు అందించిన 5000 నగదు బహుమతి అందుకుంది. విజయవాడకు చెందిన మాధవి మూడవ స్థానంలో నిలిచి కాసరనేని రంగబాబు అందించిన రూ.3000 నగదు బహుమతి అందుకుంది. మరో ఇద్దరికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు. న్యాయ నిర్ణయతలుగా దావినేని సాంబశివరావు వ్యవహరించారు. జాస్తి ఫణి శేఖర్ పర్యవేక్షణ చేశారు.


మొదటి బహుమతి అందిస్తున్న జాస్తి శ్రీధర్ రావు, జాస్తి ఫణి




ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-మోపిదేవి: మండల పరిధిలోని నాగాయతిప్ప గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో ముఖ్య అధితిగా ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గరికపాటి వీరాంజనేయులు, గరికపాటి గోవిందరాజులు, అనపరెడ్డి కృష్ణ, కమ్మిలి సుబ్రహ్మణ్యం, లింగం బసవ శంకర్, మానేపల్లి విజయకుమార్, అరజ ఏడుకొండలు, గరికపాటి నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి: లయన్స్ క్లబ్ ల వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ లయన్ గద్దె శేషగిరి పిలుపు మేరకు స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం, సియోను వృద్ధాశ్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చల్లపల్లి విఆర్‌కె నగర్ ఆధ్వర్యంలో అన్నదానం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు రాయపాటి రాధాకృష్ణ, కస్తూరి వెంకట వరప్రసాద్, నర్రా సాయబాబు, ఉప్పల సాంబశివరావు, వేమూరి మురళీకృష్ణ, మణి ప్రభాకర్, వృద్ధాశ్రమ నిర్వాహకులు రాయపాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల సేవలో పుణ్యా ఛారిటీస్

ప్రజాశక్తి-గన్నవరం

వృద్ధాప్యం శాపం కాదు... కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే అద్భుత సమయం. కానీ అది కొందరికి తీరని కలే. అందుకే వృద్ధాశ్రమాల అవసరం పెరుగుతోంది. అలా రెండు దశాబ్దాల క్రితమే పెద్దలు యలమంచిలి లక్ష్మణరావు, విజయలక్ష్మి దంపతుల పేరుతో ఏర్పాటైందే పుణ్యక్షేత్ర వృద్ధాశ్రమం. గన్నవరం మండలం చిన్న అవుటపల్లి పరిధిలో 3.5 ఎకరాల విశాలమైన మామిడి, సపోటా తోట మధ్యలో నిర్మించబడింది. ప్రారంభించినప్పటి నుంచి నేటి వరకూ అక్కడ చేరిన వృద్ధుల సంరక్షణ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. వృద్ధాశ్రమ నిర్వహణ గురించి ఆశ్రమం కార్యదర్శి జాస్తి విజయ భూషణ్ కుమార్ ప్రజాశక్తితో మాట్లాడుతూ... వృద్ధాశ్రమంలో పిల్లలు పట్టించుకోని వాళ్లే ఉంటారని అనుకుంటారు. కానీ అది సరికాదు. చాలామంది వాళ్లంతట వాళ్లే వస్తున్నారు. పిల్లలు వేరేచోట ఉండటం, ఉద్యోగాలూ వ్యాపారాలతో బిజీగా అవ్వడమే ప్రధాన కారణం. అసలే ఇది పోటీ ప్రపంచం. పరుగు తప్పదు. కాబట్టి వాళ్లనీ తప్పుపట్టలేం. అమ్మానాన్నలకోసం సౌకర్యాలన్నీ ఏర్పాటు చేస్తున్నారు. కానీ తీరికే లేదు. పైగా భార్యాభర్తల్లో ఒకరు చనిపోతే మరీ ఒంటరిగా అనిపిస్తుంది. ఆశ్రమంలో అయితే తమ వయసు వాళ్లే ఉంటారు. 12 ఏళ్ల నుంచి నేను వృద్ధుల సేవలోనే ఉన్నా. వాళ్లకి ఇక్కడ ఉండటం ఇష్టమా కాదా అన్నది తెలుసుకోగలను. అయిష్టంగా చేరేవాళ్లకు ముందే కౌన్సెలింగ్ ఇస్తాం. 'పెద్దవాళ్లయ్యాక కొన్ని సర్దుబాట్లు తప్పనిసరి. పిల్లల అభిరుచుల్ని గౌరవిస్తూ వాళ్లతో కలిసి ఉండగలిగితే అంతకన్నా ఆనందం లేదు' అని చెబితే కొందరు తిరిగి వెళతారు. కానీ కొంతమంది మనసు మార్చుకుని హోమ్‌లో ఉండటానికే ఇష్టపడతారు. అదీగాక, ఈతరం పెద్దలు సైతం స్వేచ్ఛ కోరుకుంటున్నారు. ఇక్కడైతే వాళ్లమీద పిల్లల ఆంక్షలు ఉండవు. నచ్చిన ప్రదేశానికో బంధువుల దగ్గరకో వెళ్లి వస్తుంటారు. గుళ్లూ, పర్యటనలకూ వెళు తుంటారు. దూరంగా ఉండి మధ్యమధ్యలో ఇంటికి వెళ్లడం వల్ల పిల్లలూ వాళ్ల పట్ల ప్రేమగా గౌరవంగా ఉంటున్నారు. హోమ్‌లో ఉన్న వాళ్లు ఆరోగ్యంగా ఉండేందుకు తరుచూ డాక్టర్ నరసింహారావు పరీక్షిస్తున్నారు. సేవా దృక్పథంతో వద్ధులకు వైద్య సేవలు అందిస్తున్నారు. వృద్ధుల్లో ఓపిక ఉన్నవాళ్లు తమకు తోచిన పని చేస్తారు. లేదంటే టీవీ చూడటం, పత్రికలూ పుస్తకాలూ చదవడం చేస్తుంటారు. వీడియో కాల్స్ మాట్లాడు కుంటారు. సాయంత్రం చెస్, క్యారమ్స్ ఆడు కుంటారు. పండుగలతో పాటు మదర్స్, ఫాదర్స్, డాటర్స్ డే వంటివీ సెలబ్రేట్ చేసుకుంటాం. అందువల్ల ఇంటిని మిస్ అవుతున్నామన్న ఫీల్ ఉండదు. కుటుంబం అన్నాక సమస్యల్లేకుండా ఉంటాయా... ఇక్కడా ఉంటాయి. ఒక్కొక్కరిదీ ఒక్కో తీరు. అలకలూ సర్దుబాట్లూ మామూలే. వయసు పెరిగేకొద్దీ చిన్నపిల్లల్లా ప్రవర్తించడం సహజమే. అది అర్థం చేసుకుని వాళ్ల మనస్తత్వాన్ని బట్టి మాట్లాడుతుంటాం. మా నిర్వాహకులూ సిబ్బందీ అంతా సేవే లక్ష్యంగా పనిచేస్తున్నాం. అందుకే రాష్ట్రంలో బెస్ట్ ఓల్డ్ ఏజ్ హోమ్ అవార్డుని అందుకుంది ఆశ్రమం. 2006లో యలమంచిలి లక్ష్మణరావు 3.5 ఎకరాల స్థలంలో మరికొందరు దాతల విరాళాలతో ఈ భవనాన్ని నిర్మించారు. చుట్టూ పచ్చని పరిసరాలూ పూల మొక్కలూ పండ్లచెట్లతో ఉండే ఆహ్లాదకరమైన వాతావరణంతో ఉన్న ఈ ఆశ్రమం వృద్ధుల ఆనందానికి సగం కారణం.


జాస్తి విజయ భూషణ్ కుమార్

మోపిదేవిలో గ్రామోత్సవం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానములో సోమవారం శివ ముక్కోటి సందర్భంగా మయూర వాహనంపై రావివారిపాలెం గ్రామం వరకు గ్రామోత్సవం నిర్వహించారు. పౌర్ణమి సోమవారం శివుడి జన్మ నక్షత్రమైన ఆరుద్ర నక్షత్రం మూడు కలిసి రావడంతో శివ ముక్కోటిని మోపిదేవి ప్రజలు నిర్వహించారు. దక్షిణ కాశీగా పేరొందిన పెదకళ్లేపల్లిలో దుర్గా నాగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకమిషనర్, కార్య నిర్వహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు పౌష్టికాహారం, నూతన వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం కర్లపాటి లక్ష్మి స్రవంతి జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు, నిరుపేద మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేసినట్లు సంస్థ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు తెలిపారు. ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కర్లపాటి మాట్లాడుతూ సంక్రాంతి పండుగను పురస్కరించి చిన్నారులకు నూతన వస్త్రాలను అందచేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపూడి వెంకటేశ్వరావు, రుక్మిణి, శ్రేయస్సు సిబ్బంది లక్ష్మీ తిరుపతమ్మ, విజయకుమారి, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

నాంచారయ్య వర్ధంతి

ప్రజాశక్తి - వత్సవాయి : ప్రజలపక్షాన పోరాడిన వారు ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచిపోతారని సిపిఎం సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంత రావు అన్నారు. సోమవారం మండలంలోని మక్కపేట గ్రామంలో గంట నాంచారయ్య 4వ వర్ధంతి స్థూపం వద్ద నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి బి.రాము అధ్యక్షతన నిర్వహించారు. పార్టీ జెండాను సీనియర్ సభ్యులు కోసూరు కృష్ణ ఎగరవేశారు. నాంచార్య చిత్రపటానికి సీనియర్ సభ్యులు బర్రె పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, పార్టీ అభివృద్ధి చేయటంలో గంటా నాంచారయ్య కీలక పాత్ర పోషించారన్నారు. నాంచారయ్య ఇంటిపై దాడులు కూడా జరిగిన సందర్భాలున్నాయని నాటి నుండి నేటి వరకు సిపిఎం అండగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవినేని లక్ష్మీనారాయణ, కనకపుడి పటేల్, సోమ రవి, గంగుల వెంకయ్య,పెంటి వెంకయ్య, ఎస్.కె నాగుల మీరా, బోతపల్లి బిక్షం, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హనుమంతరావు

దూసుకొచ్చిన కారు ... ఐదు గొర్రెలు మృతి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : గొర్రెల మందపైకి కారు దూసుకు వెళ్లిన సంఘటనలో ఐదు గొర్రెలు మృతిచెందిన ఘటన మండలంలోని చిల్లకల్లు గ్రామ సమీపంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. సేకరించిన సమాచారం మేరకు బలుసుపాడు గ్రామానికి చెందిన వట్టే నాగేశ్వరరావు చెందిన గొర్రెల మంద చిలకల్లు గ్రామ సమీపంలో 65 నెంబర్ జాతీయ రహదారిపై నుండి వెళ్లుచుండగా విజయవాడ వైపు నుండి హైదరాబాదు వైపు వెళుతున్న కారు వేగంగా గొర్రెల మందపై దూసుకువచ్చింది. ఈ ప్రమాదంలో ఐదు గొర్రెలు మృత్యువాత పడ్డాయి.


మృతిచెందిన గొర్రెలు

నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి - తిరువూరు : లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్స్ వ్యవస్థాపకులు మెల్విన్ జోన్స్ జయంతి సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని శ్రీ సద్గురు సాయి వికలాంగుల ఆశ్రమంలో నిర్వాసితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ తిరువూరు ఆధ్వర్యంలో బియ్యం, సరుకులు ఆశ్రమ నిర్వాహకుడు నెమలి వెంకటేష్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ అధ్యక్షుడు పసుమర్తి వెంకటేశ్వరరావు, సెక్రటరీ నాగు బండి శ్యాంసుందర్, సీనియర్ సభ్యులు అడ్వ కేట్ కంచర్ల ముత్యప్రసాద్, నూతక్కి రాఘవరావు, కోరుకొండ గంగాధర్‌రావు, మూర్తి, రామడుగు శ్రీనివాసరావు, శ్రీనివాసచారి, వికలాంగుల సంక్షేమ సంఘం సభ్యులు ఆంజనేయులు పాల్గొన్నారు.

బాక్స్ క్రికెట్ నెట్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణం కోదాడ రోడ్డు విష్ణుప్రియ నగర్‌లో షేర్ మొహమ్మద్ పేట గ్రామానికి చెందిన కార్తీక్ నరేష్ పూర్ణ ఏర్పాటు చేసిన నూతన బాక్స్ క్రికెట్ నెట్ సెంటర్‌ను ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు శ్రీరామ్ చిన్నబాబు, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు వేర్వేరుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం

ఆదానీ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని జిల్లా వ్యాప్తంగా మండలాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. భోగి రోజున మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేసి వినూత్న నిరసన తెలిపారు. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పలుచోట్ల ఈ కార్యక్రమాలు నిర్వహించారు.


విజయవాడలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి, తదితరులు

విజయవాడ : ఆదానీ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 63వ డివిజన్ సుందరయ్య నగర్ వద్ద భోగిమంటల్లో కరెంట్ బిల్లులు దహనం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సి.హెచ్ బాబూరావు పాల్గొని మాట్లాడుతూబిజెపి ప్రభుత్వం విద్యుత్‌ను ప్రైవేట్ పరం చేయాలని చూస్తుందని దానిలో భాగంగానే స్మార్ట్ మీటర్లు బిగించటానికి సిద్ధమవుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి స్మార్ట్ మీటర్లు బిగించకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. విద్యుత్ ఒప్పందాలు రద్దు చేసేంతవరకు ప్రజల భాగస్వామ్యంతో వామపక్షాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి బి.రమణరావు, సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కె.దుర్గారావు, స్థానిక నాయకులు పి.సాంబిరెడ్డి, పాల్గొన్నారు. పూలే అంబేద్కర్ భవనం వద్ద స్థానికులు భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేశారు. ఈ కార్యక్రమానికి కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్ర మాల్యాద్రి అధ్యక్షత వహించారు. పౌర సంఘాల నాయకులు చిగురుపాటి బాబురావు, డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండెమెడ క్రాంతి కుమార్, ఎ విజయ్, శ్రీనివాస్, పడమట మురహరి, వేమూరి పుల్లయ్య, దండే శ్రీనివాస్, మాల్యాద్రి, వేమూరి పద్మ, అండ్ర రమాదేవి, స్వర్ణ, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంపుదల లేదంటూనే తెలుగు దేశం కూటమి ప్రభుత్వం ప్రజలపై భారం మోపుతుందన్నారు. విజయవాడ మాచవరం ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అసోసియేషన్ మహిళా సభ్యులు, అధ్యక్ష కార్యదర్శులు, ఇతర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యుత్ బిల్లులను భోగిమంటలో వేసి దగ్ధం చేశారు. ప్రైవేట్ విద్యుత్ సంస్థలు విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్‌మీటర్ల పేరుతో దేశ ప్రజలను దోపిడీ చేసేలా కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వాలు తెగ ఆరాటపడుతున్నాయని వాకర్ సభ్యుల్లో ఉన్న కులవ్యవక్ష వ్యతిరేక పోరాడు సంఘం (కెవిపిఎస్) జిల్లా కార్యదర్శి జి.నటరాజు ఈ సందర్భంగా అన్నారు. ఆసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎల్.జానయ్య, ప్రస్తుత అధ్యక్షులు, వై.సుబ్బారావు, ట్రజరర్ నాగరాజు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ మహిళలు భారమైన విద్యుత్ బిల్లులను భోగిమంటల్లో కాల్చి నిరసన తెలిపారు.50వ డివిజన్ ఆధ్వర్యంలో మహంతిపురం ఖాదర్ సెంటర్లో భోగి మంటలు విద్యుత్ బిల్లులు దహనం చేశారు. సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యురాలు మాజీ కార్పొరేటర్ జి.ఆదిలక్ష్మి సీనియర్ నాయకులు జి.సుబ్బారెడ్డి శ్రీను, సాయి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. 49వ డివిజన్ వాగు సెంటర్ వద్ద విద్యుత్ బిల్లుల భారాలు రద్దు చేయాలని భోగిమంటల్లో విద్యుత్ బిల్లును స్థానికులు దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బి.సత్తిబాబు నగర కమిటీ సభ్యులు బి.రాజు డివిజన్ నాయకులు మట్టి లిఫ్ట్ యూనియన్ నాయకులు బాబూరావు, స్థానిక పెద్దలు రమేష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు. 50 వడివిజన్-4శాఖ గొల్లపాలెం గట్టుపాలెం గట్టు కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ బిల్లుల నిరసన భోగిమంటలో దగ్ధం. పశ్చిమ నగర కార్యదర్శి కార్పొరేటర్ బి.సత్యబాబు, కార్యదర్శి పి.రాజు, సిహెచ్.దుర్గ, కె.లక్ష్మణ సన్యాసిరావు పాల్గొన్నారు. మొగలరాజపురం సిపిఎం ఆఫీస్ వద్ద భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేశారు. సిపిఎం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు పాల్గొని మాట్లాడారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు క్రాంతికుమార్, తూర్పు సిటీ కమిటీ సభ్యుడు స్టాలిన్, నగర నాయకులు మురహరి, దావులూరి శ్రీనివాసరావ్, ధర్మారావు, బన్నావెంకటేష్, మహిళాసంఘం కార్యదర్శి మోహిని ఎన్. లక్ష్మి పాల్గొన్నారు. **విజయవాడ అర్బన్ :** సిపిఎం 9వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో పటమటలంక చెన్నుపాటి రాధాకష్ణ వీధిలో విద్యుత్ బిల్లులను భోగిమంటల్లో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ సిపిఎం తూర్పునగర కమిటీ సభ్యులు కోట బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిపిఎం విజయవాడ తూర్పునగర కమిటీ సభ్యులు డి.వరప్రసాద్, వి.బి.రాజు, సిపిఎం పార్టీ శ్రేణులు చెన్నుపాటి జోయ పాల్గొన్నారు **ఇబ్రహీంపట్నం :** కొండపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర థియేటర్ వద్ద, మెహన్ రావు నగర్, ఫెర్రీ రామాలయం వద్ద పలు చోట్ల కరెంటు బిల్లులు దహనం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు ఎస్‌కె.బాషా మాట్లాడారు. సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు కె.బేబీ సరోజిని, ఇర్లా కొండలరావు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ వన్‌ని భోగిమంటల్లో దహనం చేశారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు పాల్గొన్నారు. **మైలవరం :** సిపిఎం గణపవరం శాఖ ఆధ్వర్యంలో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులు దహనం చేశారు. గణపవరం శాఖ కార్యదర్శి సంధిపాము ఇసాక్, తదితరులు పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** మండలంలోని షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో భోగిమంటల్లో బిల్లులు దహనం చేసి నిరసన తెలిపారు. సిపిఎం నాయకులు సోమోజు నాగమణి, షేక్ గౌస్ మియా, కోటా కృష్ణ, దంతాల వెంకటేశ్వర్లు, కోట రవికుమార్, దాసరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. **వీరులపాడు :** జుజ్జూరు మండల కేంద్రంలో భోగిమంటల్లో కరెంటు బిల్లులు దహనం చేశారు. దొడ్డ దేవరపాడు, అల్లూరు, జుజ్జూరు, వి.అన్నవరం గ్రామాల్లో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి పల్లి కంటి బాబు గుంజి వీరయ్య శ్రీనివాసరావు సుందర్‌రావు, లాల్ అహ్మద్ గౌస్ పాల్గొన్నారు. **తిరువూరు :** ప్రభుత్వం అడ్డూ అదుపు లేకుండా విధించిన ట్రూ అప్ ఛార్జీల విద్యుత్ బిల్లులను, స్మార్టు మీటర్ల జీఓ కాపీలను సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు బోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. తిరువూరు సుందరయ్య కాలనీలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు మోటూరి చింతయ్య, సత్యనారాయణ, మహిళా సంఘం సభ్యులు ఎం.నాగమణి ఎస్.కె జాన్‌బి, పాల్గొన్నారు. **నందిగామ :** సిపిఎం నందిగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నందిగామ గాంధీ సెంటర్లో కరెంట్ బిల్లులు భోగిమంటల్లో దగ్ధం చేసి నిరసన తెలిపారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు కే గోపాల్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, సయ్యద్ ఖాసిం, కర్రి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాసరావు, చెరుకుమల్లి పిచ్చయ్య, ఏడుకొండలు, బాబు, లాజర్, హస్సన్ తదితరులు పాల్గొన్నారు.


వాకర్స్ కెవిపిఎస్ ఆధ్వర్యంలో ...


తిరువూరులో...


63వ డివిజన్‌లో నిరసన తెలుపుతున్న బాబూరావు, తదితరులు


ఇబ్రహీంపట్నంలో...


జగ్గయ్యపేటలో...


మైలవరంలో...


నందిగామలో...


బంటుమిల్లిలో...



గుడివాడలో...



గన్నవరంలో...

సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యాన

సంక్రాంతి ఆటల పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం: మహిళా సంఘం, చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాజీవ్ నగర్‌లో మహిళలకు పోటీలు సోమవారం నిర్వహించారు. చిల్డ్రన్స్ క్లబ్ ఆర్గనైజర్ కీర్తి ఈ పోటీలను నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, కళ్ళకు గంతలు, లెమన్ అండ్ స్పూన్ వంటి ఆటల్లో మహిళలు, పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. **పమిడిముక్కల:** మండలంలోని అమీనాపురం గ్రామంలో ముగ్గుల పోటీల్లో విజేతకు పోరంకి శ్రావణ సంధ్యకు ప్రథమ బహుమతిని విశ్రాంత ఉపాధ్యాయులు సాంబశివరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఏఎన్ఎం నాంచారమ్మ, వ్యవసాయ సహాయకులు బుజ్జమ్మ పాల్గొన్నారు. **కంకిపాడు:** సిపిఎం ఆధ్వర్యంలో కంకిపాడు గ్రామంలోని పుట్టబజార్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి తాడంకి నరేష్ మాట్లాడారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు శివశంకర్, శ్రీహరి, నాయకులు నాంచారయ్య, వెంకటేశ్వరావు పాల్గొన్నారు. **కోడూరు:** గత ఐదు సంవత్సరాల నుంచి సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజా సంఘాల, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో కోడూరు మండల పరిధిలోని విశ్వానాథపల్లి గ్రామంలో ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. సోమవారం అద్దంకి నాంచారమ్మ తల్లి దేవాలయం వద్ద తోట రత్తయ్య దారపురెడ్డి గోపాలకృష్ణ స్ఫూర్తిదాయకంతో మహిళలకు ముగ్గులు, చిన్నారులకు కుర్చీలాట, యువతకు పరుగు పందెం, స్లో సైక్లింగ్, ఇలాంటి ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విక్కుర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ఇలా సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన మహిళలకు, చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తోట శాంకిషోర్ నాయుడు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు, గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వాకా రామచంద్రరావు, పోలాబత్తిన మోహన్రావు, కోప్పనాతి తాతయ్య తదితరులు పాల్గొన్నారు. **బంటుమిల్లి:** ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ములపర్రు గ్రామంలో ఆటల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ సంక్రాంతి పండగ పేరుతో విచ్చలవిడిగా కోడిపందాలు శిబిరాలు ఏర్పాటు చేశారని కోర్టులు స్వచ్ఛంద సంస్థలు ఎంత చెప్పినా రాజకీయ నాయకులు ఈ శిబిరాలుకి నాయకత్వం ఇస్తున్నారని ప్రజలు చైతన్యం కలిగి వాటికి దూరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నావిశెట్టి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నాగిశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ:** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గుడివాడ పట్టణంలోని వాంబే కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో సోమవారం ఆటల పోటీలు నిర్వహిండం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శి పి రజిని బాలికలకు లెమన్ స్పూన్, రన్నింగ్ రేస్ పోటీలను నిర్వహించారు. ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి రేపాని కొండ, ఎం నారాయణ, సమీర్, కాలనీవాసులు శ్యామల, లక్ష్మి, గంగ తదితరులు పాల్గొన్నారు.


కోడూరులో...


పమిడిముక్కలలో...


కంకిపాడులో...


బాబూరావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-ఘంటసాల: ఎంత ఎదిగినా జన్మభూమిపై ఉన్న మమకారంతో పేదలకు అండగా ఉంటూ లక్షలాది రూపాయల వితరణ అందిస్తున్న లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. ఘంటసాల మండలం గోగినేనిపాలెం గ్రామానికి చెందిన ఘట్టమనేని బాబూరావు ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన 72 మంది వృద్ధులు, పేదలకు రూ.వెయ్యినగదు, నూతన వస్త్రాలు, శాలువాలు, 8 మంది వికలాంగులకు రూ.1500 నగదు, ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్న గ్రామానికి చెందిన కొడాలి తేజస్వికి ల్యాప్ టాప్ ను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత బాబూరావు మాట్లాడుతూ దేవుడి దయ వల్ల ఉన్నతస్థితిలో ఉన్న నాకు స్వగ్రామం పై ఉన్న మమకారంతో ఆత్మసంతప్తి కోసం తనవంతు సాయంతో 17 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలు చేపటడుతున్నట్లు చెప్పారు. ఇంతటి భారీ కార్యక్రమాలు చేపట్టిన బాబూరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అత్తలూరి గోపాల కష్ణ. గోపిచంద్, ఘట్టమనేని మారుతీ ప్రసాద్, వేమూరి సత్య నారాయణ, కుంపటి వెంకటేశ్వరరావు, కొడాలి నాగమల్లి, తదితరులు పాల్గొన్నారు.



బివిఆర్ యూత్ ఆధ్వర్యంలో పోటీలు

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: బొమ్మారెడ్డి వెంకటరెడ్డి బి.వి.ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకు షటిల్, వాలీబాల్, స్లో సైక్లింగ్, రన్నింగ్ రేస్, లెమన్ స్పూన్,మ్యూజికల్ చైర్ అలాగే ముత్యాలముగ్గులు పోటీలను నిర్వహించారు. ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అర్జున్‌రాజు, జడ్పిటిసి మోహన్, ఎంపీపీ రాజామణి, బి.వి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అడ్వైజర్ పొట్లూరీ గోపాలకృష్ణమూర్తి, రాజేంద్ర, ఎస్వీ కృష్ణారావు పాల్గొన్నారు.



'బెల్టు' అమ్మకాలపై కొరడా

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

అక్రమ మద్యం అమ్మకాలను నిర్వహించే వారిపై ఎక్సైజ్ శాఖ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. తమ సర్కిల్ పరిధిలో ఎక్కడికక్కడ అక్రమ మద్యం అమ్మకాలపై దాడులు నిర్వహిస్తున్నారు. అలాగే వైన్ షాపులు, బారులపై దాడులు చేసి... అక్కడ అమ్ముతున్న మద్యంపై పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. బెల్టు షాపులను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటున్నారు. అక్టోబరులో నలుగురిపై నాలుగు కేసులను న మోదు చేసి...115 మద్యం బాటిల్ళ్ను స్వాధీనం చేసుకున్నారు. నవ ంబరులో 18మందిపై 18కేసులను నమోదు చేసి 187 మద్యం బాటిళ్లస్వాధీనపరచుకున్నారు. డిసెంబరులో ఎనిమిది మందిపై ఎని మిది కేసులను నమోదు చేసి... 58 మద్యం బాటిల్ళ్ను స్వాధీనం చేసుక న్నారు. జనవరిలో ముగ్గురిపై నాలుగు కేసులను నమోదు చేసి 44 మద్యం బాటిల్ళ్ను స్వాధీనం చేసుకున్నారు. ఇప్పటికి గుడివాడ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని 34 కేసులను నమోదు చేశారు. ఆ కేసుల్లో 34 మందిని అరెస్టు చేశారు. 404 బాటళ్లను స్వాధీనం చేసుకున్నారు.

అక్రమ మద్యం అమ్మితే కేసులు తప్పవు

పి.వెంకటరమణ, ఎక్సైజ్ సిఐ, గుడివాడ

అక్రమ మద్యం అమ్మకాలను నిర్వహించే వారిపై కేసులు తప్పవు. బెల్టు షాపులను నిర్వహించే నిర్వాహకులపై దాడులు నిర్వహిస్తున్నాం. అక్రమ మద్యాన్ని అమ్ముతున్న నెరవకులపై కేసులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నాం ఇప్పటికైనా అక్రమ దళిత్ షాపుల నిర్వాహకులు ఆగకపోతే చర్యలు పెట్టనంగా తీసుకుని అడ్డుకట్ట వేస్తాం.

తెగుళ్లతో రైతులు కుదేలు

• పత్తాలేని అధికారులు • దిగుబడి తగ్గే ప్రమాదం

ప్రజాశక్తి-పెడన, గూడూరు

గత ఐదేళ్లుగా ఖరీఫ్ పంటకే పరిమితమైన పెడన నియోజవర్గంలో ఈసారి ఆరుతడి పంటలు కూడా అంతంత మాత్రంగానే ఉన్నాయి. రెక్కాడితే గాని డొక్కాడని కౌలు రైతులు, రైతులు కుటుంబాల్లో ఆరుతడి పంటలు ఈ ఏడాది నిరాశే మిగలనుంది. అధికారుల పర్యవేక్షణ కరువవడంతో రైతులకు ఈ దుర్భర పరిస్థితి నెలకొందని తెలుస్తోంది. నియోజకవర్గ పరిధిలోని గూడూరు, పెడన, బంటుమిల్లి, కత్తివెన్ను మండలంలో 53 వేల ఎకరాలకు పైగా వరి పంట సాగు అవుతుంది. వీటిల్లో 45 వేల ఎకరాల్లో ఆరుతడి పంటలైన మినుము, పెసర, ఉలవ వంటి ఉద్యాన పంటలను సాగు చేస్తున్నారు. అయితే వీటిలో గూడూరు, పెడన, కత్తివెన్ను మండలాల్లో వేసిన మినుము పంటపై వచ్చే పల్లాకు, బూడిద తెగులు, బంగారు తీగ వంటి వాటి వలన రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికే గూడూరు మండలంలోని ఆకులమన్నాడు, కప్పలదొడ్డి, ముక్కొల్లు, కంకటావ గ్రామాలతో పాటు పెడన మండలంలోని నేలకొండపల్లి, చిన పుల్లపాడు, పుల్లపాడు, దేవరపల్లి అలాగే కత్తివెన్ను మండలంలోని పెందూరు, మునిపెడ, నీలిపూడి, కుమ్మల్లపూడి వంటి గ్రామాలలో ఇప్పటికే బూడిద, పల్లాకు తెగులుతోపాటు బంగారు తీగ బాగా ఆవహించింది. దీనివలన పెడన, గూడూరు మండలాల్లో గతేడాది ఒక్కో ఎకరానికి ఐదు నుంచి ఆరు క్వింటాళ్ల మినుము పంట పండగా నేడు కేవలం క్వింటన్నర్ నుంచి రెండు క్వింటాళ్ల వరకు మాత్రమే పండుతాయి అన్నట్లుగా రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కత్తివెన్ను మండలంలో మూడు క్వింటాళ్లు పైగా దిగుమతి రాగా నేడు క్వింటా కూడా పండే అవకాశాలు లేవని రైతుల గగ్గోలు పెడుతున్నారు.

కానరాని వ్యవసాయ శాఖ అధికారులు

గతంలో వ్యవసాయ శాఖకు సంబంధించి మండలానికి ఒక కార్యాలయం వ్యవసాయ శాఖ అధికారి, సహాయ అధికారి మాత్రమే ఉండేవారు అయితే గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయా రంగాన్ని మరింత బలోపేతం చేయాలన్న దడ సంకల్పంతో రైతు సేవ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిల్లో ఒక్కో గ్రామానికి ఒక్కొక్క వ్యవసాయ సహాయకులు నియమిస్తూ బలోపేతం చేసింది. అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం ఆరితడి పంటల్లో వచ్చే తెగుళ్ళకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించవలసిన నియమ నిబంధనలో రైతులకు తెలియజేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారంటూ రైతులు ఆరోపిస్తున్నారు. అందువల్లనే గతేడాది కన్నా ఈ ఏడాది సగానికి పైగా దిగుబడి తగ్గిపోతుందంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కార్యాలయాన్ని వదిలి గ్రామస్థాయిలో పర్యటించి రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కనిపించని వ్యవసాయ అధికారులు

గోరుముచ్చు వెంకటరమణ, రైతు,

కప్పలదొడ్డి, గూడూరు మండలం.

గతేడాది ఒక్కో ఎకరానికి ఐదు నుంచి ఆరు క్వింటాలకు పైగా మినుము దిగుమతి వచ్చింది. ఈ నేపథ్యంలోనే మరో బస్తా ఎక్కువ ఇచ్చి కౌలుకు తీసుకుని నాలుగు ఎకరాలు సాగు చేశాను. ప్రస్తుతం అంతా పల్లాకు తెగులు, బంగారు తీగతో అల్లుకుపోయింది. కనీసం ఈ ఏడాది ఖర్చులు కూడా రావేమో. అసలు గత ఆరు నెలలుగా వ్యవసాయ అధికారులు ఎవరూ మమ్మల్ని పట్టించుకున్న దాఖలాలు లేవు.

జోసఫ్ తంబి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఉంగుటూరు: ఆంధ్ర తెలంగాణ ఒడిశా ప్రోవిన్షియల్ ఆధ్వర్యంలో సోమవారం సమిష్టి దివ్య పూజ ద్వారా బ్రదర్ జోసఫ్ తంబి 85వ వర్ధంతి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ మరియదాసు, పత్తిపాటి మేరీమాత కపూచిన్ పూజలో పాల్గొని ప్రసంగించారు. తంబి జీవించిన గొప్ప జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన ఆచరించిన సేవా జీతాన్ని అనురించడం ద్వారా ఆయనకు ఇచ్చే నివాళి అని సూచించారు. ముసునూరు గాయక బృందం పూజా కీర్తనలు ఆలపించారు.



అపరాల సాగుకు అష్టకష్టాలు

ప్రజాశక్తి-మోపిదేవి: రైతులు ఎక్కడ చూసినా తమ పొలాల్లోని మినప పైరుకు నీటి తడి పెట్టేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. కాలువలో నీరు అంతంత మాత్రమే అందుతుండటంతో రైతులందరూ నీటి తడులకు ఉపక్రమిస్తున్నారు. మోపిదేవి మండలం పరిధిలోని కొత్తూరు, శివరాంపురం గ్రామంలో పంటకాలవ కింద ఎన్నం నారాయణ అనే రైతు తన పొలాన్ని తడిపేందుకు మూడు రోజులుగా కష్టపడుతున్నారు. 3200 అడుగుల దూరం గల ట్యూబ్‌తో పొలానికి నీటిని ఇంజన్‌తో తరలిస్తున్నారు. వాటర్ ట్యూబ్‌కు ఒకరోజు అద్దె వెయ్యి రూపాయలు అవుతుంది నీరు సక్రమంగా పొలంలోకి వెళ్తున్నాయా లేదో పర్యవేక్షించడానికి ఇద్దరు కూలీలకు 1400 అవుతుంది. వీళ్లల్లో ఒకరు ఇంజన్ దగ్గర ఇంకొకరు చేలో చూపులు మారుస్తూ పని చేస్తారు. ఇంత ఖర్చుతో ఒక రోజుకి మూడు ఎకరాలు తడుస్తుందని కూలి మద్దాలి సోనీ బాబు అంటున్నాడు. మినప పైరు అవకాశాన్ని బట్టి రెండు తడుల వరకు తడిపితే మంచి దిగుబడి వస్తుందన్న ఆశాభావంతో రైతులు కష్టపడుతున్నారు.



ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల విజ్ఞాన్ స్కూల్ 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడిన అలనాటి విద్యార్థులు సుమారు రెండు దశాబ్దాల తర్వాత కలుసుకొని రోజంతా అత్యంత ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందోత్సాహాలతో గడిపారు. ఒకరినొకరు ప్రస్తుతం ఏ హోదాలో ఉన్నారో పరిచయం చేసుకుంటూ ఉద్వేగ భరిత క్షణాలు గడిపారు. అలనాటి మధుర స్మృతులు నెమరు చేసుకుంటూ, ప్రస్తుత జీవనంలో స్థిరపడిన అంశాల గురించి చర్చించుకుంటూ రోజంతా గురువులతో మమేకమై ఉల్లాసంగా కాలం గడిపారు. ఆనాడు గురువులు తమను తీర్చిదిద్దిన విధానాల గురించి, తమ పురోభివృద్ధికి గురువులు ఎంతగానో తోడ్పడ్డారన్న విషయాల గురించి నెమరు వేసుకున్నారు. 2005-06 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సదస్సుకు ముఖ్య అతిథిగా కంచికచర్ల విజ్ఞాన్ విద్యా సంస్థల అధినేత గంగిరెడ్డి రంగారావు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ మార్గదర్శకత్వంలో విద్యార్థులు నేడు ఉన్నత స్థితికి చేరుకోవటం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. రెండు దశాబ్దాల తర్వాత కూడా తమ స్నేహ బంధాన్ని నిలుపుకుంటూ ఒకరినొకరు కలుసుకోవడం, స్నేహపూర్వక వాతావరణంలో తమ భావాలను వ్యక్తీకరించుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ కాన్వెంట్ అధినేత గంగిరెడ్డి రంగారావు, ఇతర సిబ్బందిని విద్యార్థులు శాలువాలతో, మెంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బండి లావణ్య, వేమా దుర్గాప్రసాద్, పుప్పాల అయ్యప్ప, చింతల రామకృష్ణ తదితరులు. పాల్గొన్నారు.

టైరు పగిలి దూసుకెళ్లిన కారు


గాయపడిన వ్యక్తి

ప్రజాశక్తి - కంచికచర్ల : కంచికచర్ల మండలం కీసర టోల్‌గేట్ సమీపంలో కారు టైరు పగలడంతో ఆ మార్గంలో వెళుతున్న నాలుగు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటనతో టోల్గేట్ సమీపంలో కీసర సెంటర్లో భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ క్లియర్ అవడానికి 45 నిమిషాల పైగా పట్టడంతో కిలోమీటర్ మేర వాహనాలు ఎక్కడివక్కడ నిలిచిపోయాయి. సేకరించిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం హైదరాబాద్ వైపు నుండి విజయవాడ వైపు వెళు తున్న కారు కీసర టోల్గేట్ సమీపంలో సెంటర్ వద్దకు వచ్చేసరికి టైరు పగలడంతో అదే మార్గంలో వెళుతున్న కార్ల పైకి దూసుకు వెళ్ళింది. దీంతో వేరే కారు డ్రైవర్ సడన్ బ్రేకులు వేయటంతో కార్లు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి. కార్లు ముందు వెనుక భాగాలు బాగా దెబ్బతిన్నాయి. ఈ సంఘటనలో ఒక వ్యక్తికి గాయాలు కాగా అంబులెన్స్‌లో నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న టోల్గేట్, పోలీస్ సిబ్బంది క్రేన్‌ల సహాయంతో వాహనాలను పక్కకు తొలగించారు. కీసర సెంటర్లో రోడ్డుకు ఇరువైపుల హోటల్స్ బడ్డీలోకి చొచ్చుకు రావడం, హోటళ్ల వద్ద వాహనాలు భారీగా నిలుపుదల చేస్తుండటంతో కీసర సెంటర్లో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి తోడు సంక్రాంతి పర్వదినం సందర్భంగా భారీగా హైదరాబాద్ నుంచి విజయవాడ వాహనాలు వస్తుం డటంతో కీసర సెంటర్లో నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతుంది. కీసరసెంటర్ 4 రోడ్ల కూడలి టోల్గేట్‌కు అత్యంత సమీపంలో ఉన్నప్పటికీ, టోల్గేట్ నిర్వాహకులు అక్కడ సరైన బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరించక పోవడంతో.. తరచూ ట్రాఫిక్ సమస్యలు ఎదురవు తున్నాయి. ఈ విషయాలపై పోలీసులు, టోల్గేట్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించి ట్రాఫిక్ నియంత్రణ చేయాల్సిన అవసరం ఉందని ఆ ప్రాంతవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

యథేచ్ఛగా కోడి పందేలు

చేతులు మారిన లక్షలాది రూపాయలు - బరుల వద్ద నిర్వాహకుల దాడులు


కంచికచర్లలో పార్క్ చేసిన కార్లు

ప్రజాశక్తి - కంచికచర్ల : హైకోర్టు ఆదేశాలు ఉన్న, పోలీసులు, రెవిన్యూ పలు శాఖల అధికారులు చేతులు ఎత్తివేయటంతో కంచికచర్ల మండలంలో సంక్రాంతికి సాంప్రదాయ క్రీడాలతో కోడి పందెలు, ఇతర జూద క్రీడాలు యాదేశ్ఛంగా సాగాయి. దీంతో అధికారంలో ఉండి ఏ పార్టీ అయిన కోడి పందెలా నిర్వాహణలో గతంలో కంటే తామేమీ తక్కువ కాదన్నట్లు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికార పార్టీ కన్నుసన్నలో జూద క్రీడలు సాగాయి. పందేల నిర్వహణకు భారీ ఎత్తున బరులు ఏర్పాటు చేయటంతో వాటిని తొలగించటానికి వెళ్లిన అధికారులను నేతలు హెచ్చరించటంతో చేసేది లేక చేతులెత్తేశారు. కంచికచర్ల మండలం గండేపల్లి సమీపంలో మామిడితోటలో మండలం, అధికార పార్టీ నాయకులు ముసుగులో చోటామోటా నాయకుల ఆధ్వర్యంలో మూడు భారీ బారులు ఏర్పాటు చేశారు. భోగిరోజున ఉదయం 9 గంటల నుంచే వేలాది మంది జూదారులను తరలించారు. రాత్రి 8 గంటల వరకు ఫ్లడ్ లైట్లు నడుమ కోడి పందెలు నిర్వహించారు. కోడిలకు కత్తి కట్టి నిర్వాహించిన క్రీడాల్లో పందెంతో ఓడిపోయిన కోళ్ళు కత్తుల గాయాలతో బరిలో రక్తం చిదుసిస్తూ విలవిలడాయి. ఒక్క రోజే ఒక్కే చోట ఏర్పాటు చేసిన బరులో సుమారు రూ.30 లక్షలు చేతులు మారినట్లు సమాచారం. అలాగే బరుల వద్ద 50కి పైగా పేకాట, గుండాట, లోన, బయట, జోదా క్రీడాలు నిర్వహించారు. వీటిలో రూ.20 లక్షల మేర చేతు మారినట్లు సమాచారం. ఇంత జరిగినా పోలీసులు, రెవిన్యూ శాఖల అధికారలు ఎవ్వరూ అటూ వైపు కన్నెత్తి చూడకపోవటం కొసమెరుపు.

బరి వద్ద ఘర్షణ - నిర్వాహకుల బెదిరింపులు

కంచికచర్ల మండలం గండేపల్లి మామిడితోటలో ఏర్పాటు చేసిన కోడి పందెల బరులు వద్ద పందెం రాయుళ్ళ మధ్య వివాదం తలెత్తి ఘర్షణ వాతావారణం ఏర్పడింది. కోడి పందెల బరితో నిర్వాహకుల అనుచారులు పందెం రాయుళ్ళను మోసం చేసి అమాయకులు జేబులు ఖాళీ చేశారు. బరిలో జరుగుతున్న మోసం గురించి ప్రశ్నించి వారిపై బరులు నిర్వాహకులు బెదిరించి దాడులకు పాల్పడారు. ఆ సమయంలో ఘర్షణ నివారించేందుకు ప్రయత్నించిన మఫ్టీలో ఉన్న పోలీసు కానిస్టేబుళ్లపై ఓ బరి నిర్వాహకుడు వేలు చూపిస్తూ బెదిరించినట్లు సమాచారం. “ఇది మా ప్రభుత్వం, పోలీసులైనంత మాత్రాన బరుల వద్దకు మిమ్ములను ఎవరు రమ్మన్నారు” అని బెదిరించినట్లు సమాచారం. అలాగే పేకాట, గుండాట శిబిరాల వద్ద వాటి నిర్వాహకులు అమాయకులను మోసం చేసి లాక్షలాది రూపాయలు దండుకున్నారు. అక్కడ కూడా నిర్వాహకులు, జూదంలో డబ్బులు పోగొట్టుకున్నవారికి పలు వివాదాలు తలెత్తాయి. సుమారు 10 వేల మంది బరుల వద్దకు రావటంతో ఎప్పడు ఎలాంటి వివాదం తలెత్తుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. **తిరువూరు :** సంక్రాంతి పండుగ లక్ష్యంగా చేసుకుని కోడి పందేల వ్యాపారం జోరుగా సాగుతోంది. నిమి షాల వ్యవధిలోనే కోట్లకు కోట్లు చేతులు మారుతున్నాయనే ఆరోపణలు వస్తున్నాయి. మొన్నటి వరకు కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే చర్యలు తప్పవన్న పోలీసుల హెచ్చరికలో బేఖాతరు చేస్తూ భోగి రోజున పందేలు పెద్ద ఎత్తున నిర్వ హించారు. తిరువూరు నగర పంచాయతీ పరిధి లో మూడు చోట్ల మండ లంలో రెండు చోట్ల యదేచ్ఛగా కోడి పందేలు జరుగుతున్నాయి. దీనితో పాటు లోన బయట పేకాట, గుండు ఆట, నెంబర్ల ఆట తదితర జూదాల్లో ఒక్కరోజు లోనే రూ.లక్షల్లో చేతులు మారాయి. **మైలవరం :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మైలవరం మండలంలో సోమవారం జోరుగా కోడిపందాలు, కోసాట సాగుతున్నాయి. నిన్న మొన్నటి వరకు కోడిపందాలు వేస్తే చర్యలు తీసుకుంటామని పోలీసు వారు ఎన్ని హెచ్చరికలు చేసినా వాటిని బేఖాతరు చేస్తూ కోడిపందాలు నిర్వహిస్తున్నారు. మైలవరంతో పాటు, చంద్రగూడెం, పొందుగల, అనంతవరం, మురుసుమల్లి, వెల్వడం తదితర గ్రామాల్లో యథేచ్ఛగా కోడిపందాలు నిర్వహిస్తున్నారు. కొన్ని చోట్ల ఇనుప తీగల గట్టి పందాలు నిర్వహిస్తున్నారు. ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం లక్షల్లో పందాలు సాగుతున్నాయి. కోడిపందాలతో పాటు మద్యం కూడా యథేచ్ఛగా అమ్ముతున్నారు. కోసాట, నలుపు తెలుపు, నంబర్లు, తదితర ఆటలు కొనసాగుతున్నాయి. పోలీసులు కోడిపందాల శిబిరం వైపు కన్నెత్తి చూడకపోవడం శోచనీయం. **జగ్గయ్యపేట :** మండలంలోని జగ్గయ్యపేట, చిల్లకల్లు, తక్కెళ్ళపాడు, షేర్ మహమ్మద్ పేట, బూదవాడ, తిరుమలగిరి గ్రామాల్లో సోమవారం భోగి పండుగ సందర్భంగా పందెం రాయుళ్లు కోడిపందాలు నిర్వహించారు. ప్రత్యేకంగా కోడి పదాల కోసం బరులను టెంట్లను ఏర్పాటు చేసిన పందెం రాయుళ్లు కోళ్లకు కోడి కత్తులు కట్టి వేలాది రూపాయలతో కోర్టు ఆదేశాలను, పోలీసులను సైతం లెక్కచేయకుండా కోడిపందాలు నిర్వహించారు. కోడిపందేలు వేస్తే శిక్ష తప్పదని హెచ్చరించిన పోలీసులు సైతం ఈ కోడిపందాల పట్ల మిన్నకుండిపోయారు. కోడిపందాలతో పాటు లోపల బయట, పేకాట, గుండ్లాటపై పందాలతో లక్షలాది రూపాయలు చేతులు మారాయి. జగ్గయ్యపేట ప్రాంతం తెలంగాణకు సరిహద్దు ప్రాంతంగా ఉండటంతో తెలంగాణ నుండి కోడిపందాల నిర్వహణ కోసం పందెం రాయుళ్ల కోళ్లతో వచ్చి పందేలు నిర్వహించారు. **నందిగామ :** నందిగామలో సోమవారం యథేచ్ఛగా కోడి పందాలు, గుండాటా, జూదం నిర్వహించారు. పోలీసు రెవెన్యూ పశు సంవర్ధక శాఖ అధికారులు పట్టించుకోలేదు. బరి నిర్వహకుల నుంచి మామూలు వసూళ్ల కోసం వెంపర్లాడారు. నందిగామ పోలీసు స్టేషన్‌కు విజయవాడ సిపి రాజశేఖర్ బాబు అందజేసిన డ్రోన్ కెమెరా ఎక్కడా పని చేయలేదు.


నందిగామలో కోడిపందేలు వేస్తున్న నిర్వాహకులు


మైలవరంలో...


తిరువూరులో...

పందేలతో ప్రయాణీకులకు ఇక్కట్లు

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు బైపాస్ రోడ్డు అశువుల సంత జంక్ష న్ తెలంగాణ సరిహద్దు వద్ద నిర్వహిస్తున్న కోడి పందాలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవు తున్నాయి. బంజారాలతో పందెం రాళ్లతో ఆ ప్రాంతం కిటకిటలాటంతో పండుకు వెళ్లే ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. సోమవారం ఒక కుటుంబం ప్రమాదానికి గురైంది. తండ్రి కూతుళ్ళకు తీవ్ర గాయాలవడంతో స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్‌తో అంతరాయం కలుగుతున్నా ప్రజల ఇబ్బందులు తారాస్థాయికి చేరాయి. తిరువూరు, ముత్తగూడెం రహదారి వద్ద భారీ కోడిపందేలు వేయడంతో రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రజలు ఇక్కడికి వచ్చి ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి పక్కనే కోడి పందాలు వేస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటమారుతున్న పోలీస్ మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మరోపక్క అధికారులు అనుమతులు ఉన్నాయంటూ కోడి పందాల నిర్వాహకులు దురుసుగా ప్రవర్తిస్తున్నారు.


క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

కవికాలమ్

పల్లె పండుగ

అన్నదాతల పండుగ!
కల్లాల్లో ధాన్యం మెండుగా!
పంట చేతికొచ్చిన వేళ!
రైతు మురిసే మది నిండుగా!

పల్లె బాట పట్టిన పట్నం వాసులు!
పిండి వంటలు-భోగి మంటలు!
హరిదాసు కీర్తనలు!
సంతోషపు సరాగాల ఆనంద డోలికలు!

భోగి పండ్లుగా మారిన రేగి పండ్లు!
గొబ్బెమ్మలతో నిండిన ప్రతీ ఇండ్లు!
రంగురంగు ముగ్గులతో!
నిలిచెను తెలుగు వాకిండ్లు!

మకర రాశిలోకి సూర్యుడు ఆగమనం!
మకర సంక్రాంతిగా నామకరణం!
ఉత్తరాయన పుణ్యకాలం!
దేవతలు మేల్కొనే శుభ సమయం!

పశువులను పూజించే పండుగ!
హైందవ ధర్మ పరిరక్షణ వేడుక!
వ్యవసాయంలో అన్నదాతకు నిలిచెను!
స్నేహితులై ఎడ్లు తోడుగా!

ఆకాశంలో ఎగిరే పతంగులు!
చిన్నారుల కేరింతలు!
పదహారణాల పల్లెపడుచులు!
పల్లె ఎదపై కట్టిరి పట్టు పరికిణీలు!

ఉత్కంఠంగా సాగే ఎడ్ల పందాలు!
బరిలో దూకే పందెం కోళ్ళు!
జాతరను తలపించేలా!.
కోలాహాలపు పందెపు రాయిళ్ళు!

ఇదే సంక్రాంతి
పల్లెలపై ప్రకృతి చేసిన
తొలి సంతకపు వెలుగుల క్రాంతి..
మకర సంక్రాంతి...

- హనుమంతరావు లింగనబోయిన,
ఫోన్ : 9010710201